# NSS - SPARSH (2022 - 2023)

## విద్యతో పాటు సామాజిక బాధ్యతలను నేర్పాలి



### స్పర్శ్ హాస్పిస్‌తో ప్రభుత్వ సిటీ కళాశాల అవగాహన ఒప్పందం

సాక్షి,సిటీబ్యూరో: విద్యార్థులకు ఉన్నతమైన విద్యతో పాటు సామాజిక అంశాలు, బాధ్యతలపైన అవగాహన కల్పించడం అవసరమని ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి..బాలభాస్కర్ అన్నారు. నగరం వేదికగా పాలియాటివ్ కేర్ విభాగంలో అన్ని రకాల ఉచిత సేవలు అందిస్తున్న స్పర్శ హాస్పిస్ స్వచ్ఛంద సంస్థతో ప్రభుత్వ సిటీ కళాశాల శుక్రవారం ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ సందర్భంగా బాలభాస్కర్ మాట్లాడుతూ. వివిధ అనారోగ్య కారణాల వల్ల అంతిమ దశకు చేరి అవస్థలను ఎదుర్కొంటున్న బాధితులను స్పర్శ్ సంస్థ అక్కున చేర్చుకుని ఉపశమన సేవలను అందిస్తుందన్నారు. ఈ సేవల ఆవశ్యకత, అవసరం పై సిటీ కళాశాల విద్యార్థులకు అవగాహన పెంచడమే కాకుండా సామాజికంగా వారి వంతు కృషి అందించడం కోసం ఈ ఒప్పందాన్ని కుదర్చుకున్నామన్నారు. భవిష్యత్తులో పాలియాటివ్ కేర్ సేవలు కోరుకునే వారి సంఖ్య గణనీయంగా పెరగనుందని, ఈ సేవలపై అందరికీ తెలియాల్సిన అవసరముందని స్పర్శ్ హాస్పిస్ సీఈఓ శశిధర్ అన్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని ప్రముఖ సిటీ కళాశాల సామాజిక బాధ్యతగా అవగాహన ఒప్పందానికి ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. ఈ రెండు సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పాలియాటివ్ కేర్ సేవల పైన విస్తృతమైన అవగాహన పెంచడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో స్పర్శ్ ప్రతినిధులు శారదా లింగరాజు, నేహా సిటీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నీరజ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY
Sat, 17 September 2022
https://epaper.sakshi.com/c/70155044